మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 5.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 191 ‖ వెల (Price) రూ.6.50 | నవమి



- జ్ఞానవాపిపై నేడు కీలక తీర్పు
- ఇండియా కూటమిలో బెంగాల్ సీట్ల లొల్లి
- ఈ ఏడాది 68 రాజ్యసభ సీట్లు ఖాళీ
- ఫుల్‌టైం రెసిడెంట్ డాక్టర్లుగా పీజీ విద్యార్థులు
- సెక్స్ కుంభకోణంలో బిల్‌క్లింటన్, ట్రంప్

..లోపలి పేజీల్లో


శుక్రవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-55. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 11-46 వరకు. నక్షత్రం: చిత్త రాత్రి 7-50 వరకు. వర్జ్యం: రాత్రి 1-48 నుంచి రాత్రి 3-30 వరకు. రాహుకాలం: ఉదయం 10-57 నుంచి పగలు 12-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-01 నుంచి ఉదయం 9-45 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-27 వరకు. అమృతకాలం: పగలు 12-49 నుంచి పగలు 2-34 వరకు.



## బూమ్.. బూమ్ బుమ్రా

**ఆరు వికెట్లతో విజృంభణ**

**దక్షిణాఫ్రికాపై భారత్ విజయం**

కేప్‌టౌన్‌లో రోహిత్‌సేన చరిత్రాత్మక విజయంతో కదం తొక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్ అదరగొడితే.. మలి ఇన్నింగ్స్‌లో బుమ్రా సఫారీలను చెడుగుడు ఆడుకున్నాడు. బుమ్రా ఆరు వికెట్ల విజృంభణతో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 176 పరుగుల వద్దే కుప్పకూలింది. ఓపెనర్ మార్క్‌రమ్(106) సెంచరీ చేసినా ఫలితం లేకపోయింది.

79 పరుగుల స్వల్ప లక్ష్యఛేదనలో మూడు వికెట్లు చేజార్చుకున్న భారత్.. కేప్‌టౌన్‌లో తొలి విజయాన్ని సగర్వంగా ముద్దాడింది. ఫలితంగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్ అతి తక్కువ(642) బంతుల్లో ముగిసిన టెస్టుగా అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. రెండు మ్యాచ్‌ల ఫ్రీడమ్ సిరీస్ కాస్త 1-1తో సమంగా ముగిసింది. › 14



కార్యకర్తలు, నాయకుల రాకతో తెలంగాణభవన్ మరోసారి సందడిగా మారింది. గురువారం జరిగిన కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో పాల్గొన్న నేతలు

# ఊరూరా గులాబీ దళం

## సంస్థాగత నిర్మాణంపై బీఆర్ఎస్ దృష్టి

- త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పార్టీ కమిటీల నిర్మాణం
- పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షలు ముగిసిన తరువాత కార్యాచరణ
- కరీంనగర్ లోక్‌సభ సెగ్మెంట్ సన్నాహక సమావేశంలో కేటీఆర్ సంకేతాలు

### మేం గేట్లెత్తితే.. కాంగ్రెస్ ఖతమే

**ఆ పార్టీలో ఒక్కరూ మిగలరు**

**ఒక్కరిని మీరు తీస్కెళ్తే.. 10 మంది మా వైపు వస్తరు**

**బీఆర్ఎస్ నేత గంగుల** › 2

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): సంస్థాగత నిర్మాణంపై బీఆర్ఎస్ పార్టీ దృష్టి సారించింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పార్టీ కమిటీలు, పార్టీ అనుబంధ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు గులాబీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంకేతాలిచ్చారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాల వారీ సమీక్షలు పూర్తయిన తరువాత అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాల వారీగా, మండలాల వారీగా స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొనే ఈ సమావేశాల్లో పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై దృష్టిసారిస్తామని › 2వ పేజీలో



కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సమాలోచన



గురువారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శిస్తున్న ఏపీ సీఎం జగన్

# కేసీఆర్‌కు జగన్ పరామర్శ

## యోగక్షేమాలు తెలుసుకున్న ఏపీ ముఖ్యమంత్రి

## భేటీలో ఇరువురి మధ్య రాజకీయాలపైనా చర్చ!

## జగన్‌కు బీఆర్ఎస్ నేతల సాదర స్వాగతం

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్‌రావును ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. గురువారం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఇంటి వద్ద జగన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీ సంతోష్‌కుమార్, సహా పలువురు సీనియర్ నాయకులు స్వాగతం పలికారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం, శాలువా అందించిన జగన్.. బీఆర్ఎస్ అధినేత ఆరోగ్యం గురించి వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురి మధ్య సమకాలీన రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్టు సమాచారం. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిస్థితులు, జాతీయ రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. సీఎం జగన్ వెంట వైసీపీ లోక్‌సభ పక్షనేత మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘురాం ఉన్నారు.



## ప్రశ్నల తప్పొప్పులపై నిపుణుల కమిటీ

కమిటీలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు

నాలుగు వారాల్లోగా ప్రక్రియ పూర్తి కావాలి

కానిస్టేబుల్ పోస్టుల కేసులో హైకోర్టు తీర్పు › 9

## ఆధార్ సంధానంతో ఉపాధికి ఉరి!

1 నుంచి అమల్లోకి వచ్చిన ఆధార్ ఆధారిత చెల్లింపులు

ఈజీఎస్‌కు 8.9 కోట్ల మంది దూరం: సంఘర్ష్ మోర్చా › 7

## 29న ఎమ్మెల్సీ ఎన్నికలు

2 స్థానాలకు షెడ్యూల్ విడుదల

కడియం, కౌశిక్ రాజీనామాతో ఎమ్మెల్యే కోటా స్థానాలు ఖాళీ

11 నుంచి నామినేషన్లు › 11

## విమాన టికెట్‌పై 1,000 తగ్గింపు

ఇంధన చార్జీ ఎత్తివేస్తూ ఇండిగో నిర్ణయం › 12

# ఉమెన్ సేఫ్టీ హైదరాబాద్!

WOMEN SAFETY

- **మహిళాభద్రతలో దేశంలోని టాప్-5 నగరాల్లో ఒకటి**
- **భాగ్యనగర జీవనంపై 87.5 శాతం మంది సంతృప్తి**
- **'టాప్ సిటీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా' సర్వే వెల్లడి**
- **పదేండ్ల కేసీఆర్ పాలనలో శాంతిభద్రతల ఫలితమిది**

శాంతిభద్రతల్లో హైదరాబాద్‌కు తిరుగులేదని మరోసారి తేటతెల్లమైంది. అతివలకు అత్యంత భద్రనగరి భాగ్యనగరేనని మరోసారి స్పష్టమైంది. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలతో పరిఢవిల్లిన హైదరాబాద్.. దేశంలోనే టాప్-5 మహిళా సురక్షా నగరాల్లో ఒకటిగా నిలిచింది. 87.5శాతం మంది నగర జీవనంపై సంతృప్తిని వ్యక్తంచేసినట్టు డీఈఐ సొల్యూషన్స్ సంస్థ 'అవతార్' వెల్లడించింది. › 2



# 8 నెలల్లో లక్షన్నర కోట్లు!



- బడ్జెట్ అంచనాల్లో 58 శాతం రాబడి
- జీఎస్టీ రూపంలోనే రూ.30,048 కోట్లు
- స్టాంపులు, రిజిస్ట్రేషన్లతో 9,355 కోట్లు
- కేసీఆర్ ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలతో గణనీయంగా పెరిగిన రాష్ట్ర రాబడి

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో రాష్ట్ర రాబడి ఆశాజనకంగా ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, వేసిన పునాదులు రాష్ట్రాన్ని బలమైన ఆర్థికశక్తిగా నిలబెట్టాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చి నుంచి నవంబర్ వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్) నివేదికలో వెల్లడించిన అంశాలు ఇదే విషయాన్ని ఎలుగెత్తి చాటుతున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24లో రాష్ట్రం ఆర్థికంగా మరింత బలపడినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రాబడి రూ.2,59,862 కోట్లు వస్తుందని రాష్ట్ర బడ్జెట్‌లో అంచనా వేయగా, తొలి ఎనిమిది నెలల్లోనే రూ.1,49,316 కోట్ల రాబడి రావడం విశేషం. బడ్జెట్ అంచనాల్లో ఇది 58%. గత ఆర్థిక సంవత్సరంలో రూ.2,45,256 కోట్ల రాబడి వస్తుందని అంచనా వేయగా, నవంబర్ వరకు రూ.1,23,157 కోట్లు వచ్చింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి రూ.26,159 కోట్ల రాబడి అధికంగా రావడం కేసీఆర్ ప్రభుత్వ సమర్థ ఆర్థిక నిర్వహణకు నిదర్శనం. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి 19% వృద్ధిరేటు నమోదైంది. రాష్ట్ర రాబడుల్లో ఎప్పటిమాదిరిగానే › 2వ పేజీలో



## 'తిట్టబోతే అక్క కూతురు! కొట్టబోతే కడుపుతో ఉన్నది!'

కాంగ్రెస్ సర్కారును ఏమీ అనలేకపోతున్నం

తమ పార్టీ సంకటస్థితిపై సీపీఐ నారాయణ వ్యాఖ్య › 11



ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

# జాతీయహోదా ఇవ్వలేం

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై తేల్చిచెప్పిన కేంద్రం

కానీ, ఇతరత్రా 60% నిధులు ఇస్తాం.. సీఎం రేవంత్‌రెడ్డికి స్పష్టం చేసిన కేంద్రం

అదనంగా ఐపీఎస్‌లను కేటాయించండి.. విభజన సమస్యలను పరిష్కరించండి

హైదరాబాద్ మెట్రో రెండో దశకు సవరించిన ప్రతిపాదనలు ఆమోదించండి

కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి.. అమిత్‌షా, గజేంద్రసింగ్, హర్దీప్‌సింగ్ పురీతో భేటీ

వెంట ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా.. నేడు యూపీఎస్సీ కార్యాలయం సందర్శన › 10



## డెస్క్ కొలువు.. రోగాలకు నెలవు

నైట్ అవుట్, టార్గెట్లతో జీవక్రియ అస్తవ్యస్థం

గతి తప్పుతున్న జీవ గడియారం

హైదరాబాదీల్లో ఒబెసిటీ, చెడు కొలెస్ట్రాల్ › 11

ఎన్ఐఎన్ అధ్యయనం

## స్పెషల్ ఆఫీసర్లా? పర్సన్ ఇన్‌చార్జీలా?

**వచ్చే నెల 1తో ముగియనున్న పంచాయతీ పాలకవర్గాల గడువు**

**బీసీ గణన చేపట్టక పోవడంతో ఎన్నికలకు అడ్డంకులు** › 11



అయోధ్య రామాలయ సింహద్వారానికి తుది మెరుగులు దిద్దుతున్న కార్మికులు

# అయోధ్య వీధుల్లో రామయ్య ఊరేగింపు

**17న 'రామ్‌లల్లా' ప్రజల ముందుకు**

పెజావర్ మఠానికి చెందిన విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ వెల్లడి

ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రత.. కృత్రిమ మేధతో నిఘా › 14

డిసెంబర్ నాటికి రామాలయం పూర్తి : నిర్మాణ కమిటీ చైర్మన్


